రాముడి సనాతన ధర్మాన్ని ఆచరించాలి

ధర్మపురి పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతీ మహాస్వామి

సప్తధామంలో 1,116 జంటలతో వైభవంగా సీతారామ కల్యాణం

సప్తధామంలో పూజలు చేస్తున్న జంటలు

పోచమ్మమైదాన్, జనవరి 21: రాముడు ప్రతిష్ఠించిన సనాతన ధర్మాన్ని ప్రతి భారతీయుడు ఆచరించాలని ధర్మపురి పీఠాధిపతి సచ్చిదానంద సరస్వతీ మహాస్వామి అన్నారు. అయోధ్యలో రాముడి విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా ములుగురోడ్డులోని సప్తధామంలో 1,116 జంటలతో సీతారామ కల్యాణం, పట్టాభిషేకాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాముడు ప్రతిష్ఠాపన చేసిన సనాతన ధర్మం ఒక మతానికి, కులానికి సంబంధించినది కాదని, సనాతన ధర్మమే మనదేశ ఔన్నత్యానికి ప్రధానమైనదన్నారు. అనంతరం 1,116 దంపతులతో భద్రాచలం నుంచి తీసుకొచ్చిన వెండి సాముద్రికంతో ప్రత్యేక పూజలు చేయించారు. కార్యక్రమంలో శివానంద గురుకుల్చరల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ త్రిపురనేని గోపీచంద్, బండార సాయినారాయణ, సోమరామయ్య, గందె ఉమాశంకర్, మాదారపు సదాశివుడు, రేపాల రామచందర్, పడ్డతి నరేశ్ పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలకు ఆలయాలు సిద్ధం

పోచమ్మమైదాన్, జనవరి 21: అయోధ్యలో సోమవారం బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని వరంగల్‌లోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. ఈ మేరకు ఆదివారం దేవాలయాలను శుభ్రం చేసి, ఏర్పాట్లు చేశారు. అయోధ్యలో జరిగే కార్యక్రమాలు చూసేందుకు ఎల్‌ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు. సోమవారం సాయంత్రం రాముడి పేరుతో ప్రత్యేకంగా దీపాలంకరణ చేసి, తమ దైవభక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. మట్టెవాడ వేణుగోపాలస్వామి, కొత్తవాడ ప్రసన్నాంజనేయస్వామి, మార్కండేయస్వామి, దేశాయిపేట షిరిడీ సాయిబాబా, రంగనాయకస్వామి, గణేశ్‌నగర్ వేంకటేశ్వరస్వామి, ఎల్‌బీనగర్ లక్ష్మీగణపతి, డాక్టర్స్‌కాలనీ2 వరదా వేంకటేశ్వరస్వామి ఆలయాలు ముస్తాబయ్యాయి.

సాయిబాబా ఆలయంలో మంత్రి సురేఖ పూజలు



పూజలు చేస్తున్న మంత్రి కొండా సురేఖ

గీసుగొండ, జనవరి 21 : మండలంలోని కోటగండి సాయిబాబా, మైసమ్మ ఆలయాల్లో ఆదివారం మంత్రి కొండా సురేఖ కుటుంబ సమేతంగా మొక్కులు చెల్లించుకున్నారు. కొండా మురళీధర్‌రావు, సుస్మితాపటేల్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

కరీమాబాద్ : సామాజిక న్యాయ వేదిక క్యాలెండర్‌ను ఆదివారం మంత్రి కొండా సురేఖ ఆవిష్కరించారు. రాష్ట్ర అధ్యక్షుడు ఏషబోయిన సాంబయ్య, ప్రధాన సలహాదారు కొమ్మినేని భూపాల్‌రావు, మహిళా అధ్యక్షురాలు భారతి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు శంకర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Warangal-1 Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్తి రిజిస్టర్డ్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి MUNUKUNTLA CHANDRASHEKAR, S/O. MUNUKUNTLA RAMULU గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారమకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనాసరే ఎటువంటి జప్తులు, చార్జీలు, కైయిములు, తనఖాలు, అగ్రిమెంట్లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (5) ఐదు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

SCHEDULE OF THE PROPERTY

The Open Plot No. 19, admeasuring 166.00 Sq.Yards, equivalent to 138.79 Sq.Mtrs., in Sy.No. 432/A/2 after bifurcation (as per Dharani) 432/A/3, of Bollikunta Village, Khila Warangal Mandal, Warangal City & District, which is within the limits of Greater Warangal Municipal Corporation, within the Registration District Warangal, in the Jurisdiction of Sub-Registrar Office, Warangal (Fort) and bounded by: Boundaries: East: 30 feet wide Road, West: Land of vendor, North: Open plot No. 20, South: Open plot No. 18.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

కొంకపాకలో మసీద్ ప్రారంభం

పర్వతగిరి, జనవరి 21: కొంకపాకలో జిల్లా ముస్లిం మతపెద్దల సహకారంతో నిర్మించిన జామ మసీద్‌ను ఆదివారం ప్రారంభించారు. మాజీ ఎమ్మెల్యే అరూరి రమేశ్ మసీదు ప్రహరీ నిర్మాణానికి రూ. 5 లక్షల మంజూరు ప్రొసీడింగ్ కాపీని అందించడం సంతోషంగా ఉందని మసీద్ కమిటీ అధ్యక్షుడు అబూబాకర్ అన్నారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో జడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సర్వర్, సర్పంచ్ వర్కాల రమేశ్, ఎంపీటీసీ మోహన్‌రావు, మైనార్టీ నాయకులు షేక్ మహ్మద్ అలీ, గౌస్ పాషా, మోయిన్‌పాషా, మహబూబ్ అలీ, సలీం, అజహర్ పాల్గొన్నారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయాలు

ఐనవోలు : దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

భీమదేవరపల్లి : కొత్తకొండ ఆలయంలో కిటకిటలాడుతున్న భక్తులు

ఐనవోలు, జనవరి 21: వారాంతపు జాతరలో భాగంగా ఆదివారం ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అర్చకులు స్వామివారికి అభిషేకాలు, కల్యాణం నిర్వహించి, రుద్రాభిషేకం చేశారు. భక్తులు పట్నాలు వేసి బోనం వండి స్వామివారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామి, అమ్మవార్లకు భక్తులు ఒడిబియ్యం, నూతన వస్త్రాలు సమర్పించారు. ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు.

కొత్తకొండ ఆలయంలో..

భీమదేవరపల్లి : కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి దర్శనం కోసం భక్తులు గంటల తరబడి క్యూలో వేచిఉన్నారు. గుమ్మడికాయలు నెత్తిన పెట్టుకుని కోడెలతో ఆలయ ప్రదక్షిణలు చేశారు. భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ ఈవో కిషన్‌రావు వసతులు కల్పించారు. ఎస్సై నంద్రు సాయిబాబు బందోబస్తు నిర్వహించారు.

రమేశ్‌ను పరామర్శిస్తున్న వినోద్‌కుమార్

బాధితుడికి బోయినపల్లి పరామర్శ

హసన్‌పర్తి, జనవరి 21: హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీలో చదువుతున్న హసన్‌పర్తికి చెందిన పెద్దమ్మ రమేశ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న అతడిని ఆదివారం మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ పరామర్శించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, కార్పొరేటర్ ఇండ్ల నాగేశ్వర్‌రావు, మురళి, తిరుపతి, కృష్ణ ఉన్నారు.

కుక్కల దాడిలో పిల్లలకు గాయాలు

పోచమ్మమైదాన్, జనవరి 21: వరంగల్ 21వ డివిజన్‌లో రోజురోజుకు వీధి కుక్కల బెడద పెరుగుతున్నదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆదివారం భారత్ గ్యాస్ కార్యాలయం వద్ద వీధి కుక్కలు ఇద్దరు పిల్లలపై దాడి చేశాయి. ఈ ఘటనలో అలీ అక్బర్, అనస్ తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే ఎంజీఎం దవాఖానకు తరలించారు. జీడబ్ల్యూఎంసీ అధికారులు స్పందించి తమను కుక్కల బెడద నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

కుక్కల బెడద నివారణకు చర్యలు చేపట్టండి

వరంగల్/పోచమ్మమైదాన్ : వరంగల్ మహా నగరపాలక సంస్థ పరిధిలో కుక్కల బెడద నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని మంత్రి కొండా సురేఖ గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాను ఆదేశించారు. నగరంలో కుక్కల దాడిలో ఇద్దరు చిన్నారులు దాడి చెందిన నేపథ్యంలో ఆమె విచారం వ్యక్తం చేశారు. నగరంలోని కుక్కలను నియత్రించాలన్నారు. శస్త్ర చికిత్సలు చేపట్టాలన్నారు. అవసరమైతే మ్యాన్ పవర్ పెంచుకుని దాడులు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు.

పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

బాధిత కుటుంబానికి చల్లా పరామర్శ

శాయంపేట, జనవరి 21 : మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన వైద్యుల రాజిరెడ్డి ఇటీవల మృతి చెందగా, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదివారం అతడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాజిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ చిట్టిరెడ్డి రాజిరెడ్డి ఉన్నారు.

రూ.లక్ష ఆర్థికసాయం అందజేత

ఆత్మకూరు, జనవరి 21 : అక్కంపేట జడ్పీహెచ్ఎస్ స్కూల్ అసిస్టెంట్ శ్రీధర్‌రావు ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబానికి ఆదివారం పీఆర్టీయూ సభ్యులు రూ.లక్ష చెక్కు అందజేశారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మందల తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీహరి, మండలాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి భుజంగరావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎడ్ల ఉపేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

కారు ఢీకొట్టిన బైక్.. ఒకరి మృతి

కమలాపూర్, జనవరి 21 : మండలంలోని అంబాల శివారులో కారు బైక్ ఢీ కొన్న ఘటనలో బోయిని రవి (50) సీఐ సంజీవ్ ఆదివారం తెలిపారు. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ఏ జోన్‌కు చెందిన రవి కమలాపూర్ మండలంలోని గుండేడులోని బంధువుల ఇంటికి వచ్చాడు. మందమర్రి నుంచి కాజీపేటకు రైలులో వచ్చి అక్కడి నుంచి బైక్‌పై గుండేడుకు వెళ్లి తిరిగి కాజీపేటకు వెళ్తుండగా అంబాల శివారులో కారు ఢీకొట్టింది. దీంతో రవికి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స కోసం దవాఖానకు తరలిస్తుండగా మృతి చెందాడు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వెల్లడించారు.

పోగొట్టుకున్న ల్యాప్‌ట్యాప్ అప్పగింత

హసన్‌పర్తి, జనవరి 21: బస్సులో పోగొట్టుకున్న ల్యాప్‌టాప్‌ను గంట వ్యవధిలోనే విద్యార్థికి పోలీసులు అప్పగించారు. సీఐ తుమ్మ గోపి కథనం ప్రకారం.. హైదరాబాద్‌కు చెందిన రోహిత్‌కుమార్ అనంతసాగర్ ఎస్సార్ యూనివర్సిటీలో బీటెక్ చదువుతున్నాడు. ఆదివారం హనుమకొండ బస్టాండ్‌లో బస్సు ఎక్కి ఎస్సార్ యూనివర్సిటీ వద్ద దిగాడు. రూ.లక్ష విలువైన ల్యాప్‌టాప్‌ను బస్సులో మర్చిపోయాడు. బాధితుడు వెంటనే హసన్‌పర్తి పోలీసులను ఆశ్రయించాడు. సీఐ చొరవతో హెడ్‌కానిస్టేబుల్ నరేందర్‌కు బస్సు ఆచూకీ కనుగొని ల్యాప్‌టాప్‌కు తీసుకొచ్చి విద్యార్థికి అప్పగించారు.

అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు

దామెర, జనవరి 21 : అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై కొంక అశోక్ హెచ్చరించారు. పసరగొండలో గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన బీజేపీ గద్దెను ఆయన పరిశీలించారు. గుంపులుగా కూర్చోవడం, రోడ్లపై మద్యం తాగితే కేసులు నమోదు చేస్తామన్నారు. గ్రామాల్లో అల్లర్లు, గొడవలు జరిగితే 8712685020, 8712685228 ఫోన్ చేయాలని కోరారు. సర్పంచ్ మేడిపల్లి సాంబయ్య, ఎంపీటీసీ కళాసుధాకర్, ఉప సర్పంచ్ మధు పాల్గొన్నారు.

అనాథ వృద్ధుడి చేరదీత

సంగెం, జనవరి 21 : మండలంలోని గవిచర్ల గ్రామానికి చెందిన 70ఏళ్ల వృద్ధుడు కూరపాటి పుల్లయ్యకు నా అనే ఎవరూ లేరు. కాగా, ఆదివారం సహృదయ ఆశ్రమ నిర్వాహకులు మహ్మద్ చోటు పుల్లయ్యను ఆశ్రమానికి తరలించారు.

గట్టుకిందపల్లి గుట్టలపై డోల్మెన్ సమాధులు

సమాధులు, రాక్షస గూళ్లను చూపిస్తున్న పరిశోధకుడు

హనుమకొండ, జనవరి 21 : వరంగల్ జిల్లా గీసుగొండ మండలంలోని గట్టుకింద పల్లి గ్రామ శివారు తాడి చెట్లగుట్టపై డోల్మెన్ సమాధులు వెలుగు చూశాయని ఔత్సాహిక చరిత్ర పరిశోధకుడు, ఎకో ట్రావెలర్ ప్రతాప్ తెలిపారు. రెండు గుట్టలపై ఒక్కొక్కటి చొప్పున రెండు డోల్మెన్ సమాధులు, గుట్ట దిగువన రాక్షస గూళ్లను గుర్తించినట్లు చెప్పారు. ఈ సమాధులు 3 వేల ఏళ్ల కిందటివని హనుమకొండ జిల్లా పురావస్తు చరిత్ర వ్యాసకర్త, పరిశోధకుడు రెడ్డి రత్నాకర్‌రెడ్డి తెలిపారు. బృహద్ శిలాయుగానికి చెందిన ఆదిమానవులు మరణించిన వారికి గుర్తుగా ఇలాంటి నిర్మాణాలు చేస్తారన్నారు. ముందుగా గుట్టపై భాగాన్ని పలకలుగా తొలిచి కింద చిన్న చిన్నరాళ్లను పెట్టి పైభాగాన పెద్ద రాతి పలకను అమర్చారన్నారు. ఎత్తు తక్కువగా ఉండడం ఆసక్తిని కలుగజేస్తున్నదని, వీటిని స్మారక సమాధులుగా భావిస్తున్నట్లు తెలిపారు. ఇక్కడి మూడు గుట్టలపై ఉన్నగుహలు, నీటి వనరులు, చుట్టూ ఉన్న అడవి కారణంగా ఆదిమానవులు నివాస ప్రాంతంగా ఉందని, పూర్తి స్థాయిలో మరోసారి గుట్టలను సందర్శిస్తామని చెప్పారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తా : ఎమ్మెల్యే నాయిని

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

కాజీపేట, జనవరి 21 : ప్రజల ఆకాంక్ష మేరకు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి అంకిత భావంతో పని చేస్తానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. కాజీపేట 62వ డివిజన్ రహ్మత్‌నగర్ చోటా మసీద్ సమీపంలో కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ రూ.50 లక్షలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 62వ డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతాన్నారు. అంతకు ముందు 61వ డివిజన్ పరిధిలోని ఫాతిమానగర్‌లో ఏర్పాటు చేసిన ఫాతిమా మల్టీ స్పెషాలిటీ దవాఖానను ప్రారంభించారు. అలాగే, సిద్ధార్థనగర్ బాబు క్యాంపునకు చెందిన పెండ్యాల మౌనికకు సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ కాపీ అందజేశారు. కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్ పాల్గొన్నారు.

పద్మశాలీలకు అండగా ఉంటా..

హనుమకొండ సిటీ : పద్మశాలీలకు అండగా ఉంటానని ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. పెద్దమ్మగడ్డ రోడ్డులోని పద్మశాలి భవన్‌లో పద్మశాలి సంక్షేమ పరపతి సంఘం ఆత్మీయ సమ్మేళనం బత్తుల రమేశ్ బాబు అధ్యక్షతన జరిగింది. భక్త మార్కండేయ ఆలయానికి 500 గజాల స్థలం ఇప్పించి, హనుమకొండ చౌరస్తాలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. బాపూజీ విగ్రహ ప్రతిష్ఠాపనకు తన వంతుగా రూ.లక్ష సాయం అందజేస్తానని రమేశ్ బాబు చెప్పారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి గుర్రపు రమేశ్, కోశాధికారి మహేందర్, ఉపాధ్యక్షులు నరేందర్, రాజయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్‌కు ఘన స్వాగతం

నల్లబెల్లిలో స్వాగతం పలుకుతున్న నాయకులు

నల్లబెల్లి/శాయంపేట, జనవరి 21 : పాదయాత్ర ద్వారా తిరుపతికి వెళ్తున్న వరంగల్ జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బానోత్ సారంగపాణి నేతృత్వంలో నాయకులు నల్లబెల్లిలో ఆదివారం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భూపాలపల్లిలో తన సొంత ఖర్చులతో వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని రాతితో నిర్మించానన్నారు. ఈ సందర్భంగా ఏడుకొండల వేంకటేశ్వరుడికి మొక్కులు చెల్లించుకునేందుకు పాదయాత్ర ద్వారా తిరుపతి పుణ్యక్షేత్రానికి వెళ్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపీపీ ఊడుగుల సునీత, వైస్ ఎంపీపీ గందె శ్రీలత, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మాజీ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ హరినాథ్‌సింగ్, నాయకులు పాల్గొన్నారు. కాగా, అంతకు ముందు శాయంపేట మండలంలోని సూర్యనాయక్‌తండా, కాట్రపల్లి వరకు కాలినడకన చేరుకున్నారు. ఆదివారం ఉదయం రాజుపల్లి నుంచి గండ్ర జ్యోతి పాదయాత్రను ప్రారంభించారు.

రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌కు 12 మంది

గిర్మాజీపేట, జనవరి 21: జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి రాష్ట్రస్థాయి సైన్స్‌ఫేర్‌కు 12 మంది ఎంపికైనట్లు డీఈవో డీ వాసంతి, డీఎస్‌వో డాక్టర్ కట్ల శ్రీనివాస్ సంయుక్త ప్రకటనలో తెలిపారు. చెన్నారావుపేట సిద్ధార్థ హైస్కూల్ నుంచి తరుణ్‌కుమార్, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ నుంచి అక్షర, శివనగర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల నుంచి దీపక్, గీసుగొండ జడ్పీహెచ్ఎస్ నుంచి వరుణ్, రోళ్లకల్ ఆర్డీఎఫ్ హైస్కూల్ నుంచి హర్షిత, నెక్కొండ టీఎస్ రెసిడెన్షియల్ స్కూల్ నుంచి లేఖ, ఉర్సు తాళ్లపద్మావతి పాఠశాల నుంచి అర్జున్, ప్లాటినం జూబ్లీ స్కూల్ నుంచి యశస్విని, గవిచర్ల మోడల్ హైస్కూల్ నుంచి శివకుమార్, అశ్మక హైస్కూల్ నుంచి విశ్వతేజ్, టీచర్ ఎగ్జిబిట్ విషయంలో లక్ష్మీపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నుంచి ఉపాధ్యాయురాలు శ్రీవాణి, సెమినార్ విభాగంలో గీసుగొండ కేజీబీవీకి చెందిన ఐశ్వర్య ప్రదర్శించిన మిల్లెట్స్, సుస్థిర భూగోళం ఎంపిక య్యాయని తెలిపారు. వీరంతా ఈ నెల 24, 25వ తేదీల్లో రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ పద్ధతిలో పాల్గొంటారని డీఈవో వాసంతి వెల్లడించారు.

దరఖాస్తుల ఆహ్వానం

నయీంనగర్, జనవరి 21 : వరంగల్‌లోని టీఎంఆర్ఎస్ బాలికల గురుకుల పాఠశాలలో అడ్మిషన్ల కోసం ఈ నెల 18 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ కృష్ణకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 6 వరకు ముస్లింలు, క్రైస్తవులు, పార్శీలు, జైనులు, సిక్కులు, బౌద్ధులతో పాటు ఎస్సీ, ఎస్టీ, బీసీలు ఐదో తరగతిలో అడ్మిషన్ తీసుకోవచ్చని తెలిపారు. http//tmreis.telangana.govt.in లో సంప్రదించాలని కోరారు.

మహిళ ను రక్షించిన పోలీసులు

హసన్‌పర్తి, జనవరి 21: ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన మహిళను పోలీసులు కాపాడిన ఘటన సిద్ధాపూర్‌లో ఆదివారం జరిగింది. గ్రామానికి చెందిన వందనకు తన భర్తతో కొన్నాళ్ల నుంచి గొడవలు జరుగుతున్నాయి. మనస్తాపం చెందిన ఆమె మల్లన్న ఆలయంలోని కోనేరులో దూకి ఆత్మహత్య చేసుకునేందుకు వెళ్లింది. సమాచారం అందుకున్న పోలీసు సిబ్బంది నాగరాజు, రాజేంద్రప్రసాద్ ఆమెను కాపాడినట్లు హసన్‌పర్తి సీఐ తుమ్మ గోపి తెలిపారు.

అక్రమ నిర్మాణాల తొలగింపు

వరంగల్, జనవరి 21 : గ్రేటర్ పరిధిలో చేపట్టిన అక్రమ నిర్మాణాలను బల్దియా అధికారులు తొలగించారు. ఆదివారం ఏసీపీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ నగర్, ఎన్ఎన్ నగర్‌లో నాలాలను ఆక్రమించి చేపట్టిన పలు నిర్మాణాలను కూల్చివేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిబంధనలకు విరుద్ధంగా భవనాలను నిర్మిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. టీఎస్‌బీపాస్ ద్వారా అనుమతులు పొందిన తర్వాతే నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో టీపీబీవో అనిల్ పాల్గొన్నారు.

అనాథ పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలి

న్యూ శాయంపేట, జనవరి 21 : అనాథ పిల్లలు ఉన్నత స్థాయికి ఎదగాలని బాల వికాస వ్యవస్థాపకురాలు బాల థెరిస్సా జింగ్రాస్ అన్నారు. ఫాతిమానగర్‌లోని బాలవికాస కేంద్రంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అనాథ పిల్లలకు నగదుతో పాటు పుస్తకాలు, బ్యాగులు, బ్లాంకెట్లను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మా ట్లాడుతూ.. యువత విలువలతో జీవించాలన్నారు. కార్యక్రమంలో బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సింగారెడ్డి శౌరిరెడ్డి, జనవికాస అధ్యక్షుడు లూర్డు మరెడ్డి, సోపార్ డైరెక్టర్ శోభ పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

దామెర/సంగెం, జనవరి 21 : ఓటు హక్కును నమోదు చేసుకోవాలని పరకాల ఆర్డీవో శ్రీనివాస్ సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం ఆయన సందర్శించారు. బీఎల్‌వోల వద్ద ఉన్న ఓటరు జాబితాను పరిశీలించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు అర్హులైన గ్రాడ్యుయేట్స్ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ జ్యోతి వరలక్ష్మీదేవి పాల్గొన్నారు. కాగా, సంగెంలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని తహసీల్దార్ రాజ్‌కుమార్ పరిశీలించారు. డీటీ శ్రీనివాస్, సూపర్‌వైజర్లు కల్పన, శారద, బాలాజీ, రవి పాల్గొన్నారు.

బియ్యంతో అయోధ్య రామాలయం, సీతారాముల చిత్రాలు

బియ్యంతో వేసిన రామాలయం, సీతారాముల చిత్రాలు

ఎల్కతుర్తి, జనవరి 21 : మండలంలోని సూరారం గ్రామానికి చెందిన ఆర్టిస్ట్ మేదరి రాజ్‌కుమార్ బియ్యంతో అయోధ్య రామాలయం, సీతా రామాంజనేయ చిత్రాలను వేసి తన కళను నిరూపించుకుంటున్నాడు. పేపర్‌పై ఫెవికాల్ రాసి దానిపై బియ్యం అతికించి రామాలయం, సీతారాముల చిత్రాలను వేశాడు. గతంలో రాజ్‌కుమార్ రావి ఆకులపై చిత్రాలు, కొబ్బరి బోండాలపై వేసిన దేవుళ్ల చిత్రాలు పలువురిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం ఆయన ఎల్కతుర్తి హైస్కూల్‌లో కాంట్రాక్ట్ పద్ధతిలో డ్రాయింగ్ టీచర్‌గా పని చేస్తున్నాడు.

స్ఫూర్తి నింపుతున్న వేషధారణ పోటీలు

సర్టిఫికెట్లు చూపుతున్న చిన్నారులు

గిర్మాజీపేట, జనవరి 21: అయోధ్య రామమందిర ప్రాణప్రతిష్ఠ సందర్భంగా ఆదివారం సుశీల్‌గార్డెన్‌లో మురుగన్ యాడ్స్ వారు నిర్వహించిన శ్రీరామ, సీత, హనుమాన్ వేషధారణ పోటీలు బాలబాలికల్లో స్ఫూర్తిని నింపుతాయని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆల్‌ఇండియా ప్రధాన కార్యదర్శి గట్టు మహేశ్‌బాబు అన్నారు. వేషధారణ పోటీల్లో వంద మంది బాలబాలికలు పాల్గొనగా, ఉత్తమ వేషధారణలో ఉన్న చిన్నారులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, కన్సోలేషన్ బహుమతులతోపాటు పోటీల్లో పాల్గొన్న అందరికీ సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గందె కల్పన-నవీన్ దంపతులు, మురుగన్ యాడ్స్ అధినేత బొడ్ల రవీంద్రనాథ్, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు పుల్లూరు మధు, కార్యదర్శి గుముడవెల్లి సురేశ్, ఫణి సేవాదళ్ కార్యదర్శి పబ్బతి సత్యనారాయణ, రామలింగేశ్వరస్వామి ఆలయ మాజీ ధర్మకర్త గంగిశెట్టి హరినాథ్, అనిల్, అవినాష్ పాల్గొన్నారు. అలాగే, రాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా వరంగల్ చౌరస్తాలో ఆదివారం రాత్రి గందె నవీన్ ఆధ్వర్యంలో కోటి వత్తులతో అఖండదీపం వెలిగించారు.

అయోధ్య రామమందిర రంగవల్లులు

పాఠశాలలో సీతారాముల రంగవల్లులు వేసిన విద్యార్థులు

కరీమాబాద్, జనవరి 21: అయోధ్యలోని రామమందిరంలో సోమవారం బాలరాముడి ప్రాణప్రతిష్ఠ సందర్భంగా కివీ పాఠశాలలో ఆదివారం అయోధ్య రామమందిరం, సీతారాముల ప్రతిమలతో కూడిన రంగవల్లులను చిన్నారులు వేశారు. హెచ్ఎం దాసి సతీశ్‌మూర్తి పాల్గొన్నారు. నేడు అండర్ రైల్వేగేట్ ప్రాంతంలో వాడవాడలా ప్రజలు, ఆలయ నిర్వాహకులు, హిందూ సంఘం నాయకులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

శ్రీదేవి ఏషియన్ మాల్ ఎదుట ఆశ్రమం చిన్నారులు